# వరి నారుమడులను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యవసాయ అధికారి వి. బాసుబాబు అల్లవరం మండలంలోని కోడూరుపాడు గ్రామంలో వరి నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో బోసుబాబు మాట్లాడుతూ ఈ నెల ఆఖరిలోపు వరి నారుమడులను పూర్తిచేయాలన్నారు. అధిక వర్షాలను తట్టుకునే రకాలు మీఖ-1318 మరియు మీఖ-1064 పండించాలన్నారు. అల్లవరం మండలంలో ఇప్పటివరకు 50 ఎకరాల నారుమడులు పూర్తి అయినాయి అన్నారు. ఈ సార్వా పంట కాలంలో జిల్లా వ్యాప్తంగా 1,68,780 ఎకరాల వరిసాగు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 1836 ఎకరాల్లో వరినారుమడులు పూర్తి అవ్వగా, 593 ఎకరాల్లో వెదజల్లు పద్ధతిలో వరి సాగు మరియు 30 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి అయినాయి అన్నారు. ఈ సార్వా పంటకాలానికి 43,642 టన్నుల ఎరువులను జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఎరువుల షాపులు, సహకార సంఘాలు మరియు. రైతు భరోసా కేంద్రాలతో సిద్దంగా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ, ఏఈవో జి.శివమోహన్, వ్యవసాయ సహాయకురాలు శ్రావణి, రైతులు జల్లి అన్నవరం, పాటు సింహాద్రి, పాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,23 జూన్ 2024




## కాకినాడ స్మార్ట్ సిటీలో

# మధుస్ పూర్తి శాఖాహార రెస్టారెంట్

**- ప్రారంభించిన మాజీ ఎంపీ గంగరాజు,భారత్ క్రికెటర్ కె.భరత్**





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రశాంత వాతావరణంలో పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందుతున్న కాకినాడలో మధుస్ పూర్తి శాఖాహార డైనింగ్ రెస్టారెంట్‌ను మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, భారత్ క్రికెటర్ కె.భరత్ తో కలిసి శనివారం ఉదయం ప్రారంభించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గంగరాజు మాట్లాడుతూ కాకినాడ పారిశ్రామిక వాడగా అంతకంతకు అభివృద్ధి చెందుతుందని సాంప్రదాయ రుచులను పూర్తి శాఖాహార రుచులతో అందించడానికి మధుస్ కేఫ్ వ్యవస్థాపకుడు దేవ్ మధు వీరేష్ కృషి అభినందనీయ మన్నారు.

ఇప్పటికే మధు వీరేష్ ప్రారంభించిన మధు స్కేప్‌ను కాకినాడ ప్రజలు ఆదరించారని అదే స్థాయిలో పూర్తి శాఖాహార డైనింగ్ రెస్టారెంట్ ప్రజల మన్ననలను పొందుతుందని మాజీ ఎంపీ గంగరాజు అన్నారు. శాకాహార ప్రియులకు ప్రత్యేకంగా సాంప్రదాయ, వారసత్వ రుచులను అందించడంలో మధు స్కేప్ ముందు వరుసలో ఉంటుందన్నారు. లోపల మధు శాకాహార రెస్టారెంట్ తీర్చిదిద్దిన విధానం చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు. కుటుంబంలోని ప్రతి సభ్యులకు ఈ రెస్టారెంట్ ఒక మంచి హాలిడే స్పాట్‌గా ఉంటుందని గంగరాజు తెలిపారు. కాకినాడ రూరల్ టిడిపి ఇంచార్జ్ పిల్లి సత్తిబాబు మాట్లాడుతూ అనతి కాలంలోనే మధుస్ కేఫ్ కాకినాడ జిల్లా ప్రజల మన్ననలను పొంది మంచి అల్పాహారం అందిస్తుందని, నేటి నుంచి పూర్తి శాఖాహార భోజనాన్ని నాణ్యతతో అందించడం చాలా మంచి విషయమన్నారు. పాయకరావుపేట జనసేన ఇన్చార్జ్ తోట నగేష్ మాట్లాడుతూ దేశంలో పెద్ద పెద్ద నగరాల్లో ఎంత నాణ్యతతో హైజెనిక్ టిఫిన్, శాఖాహార భోజనాలు అందించబడతాయో అదే స్థాయిలో అదే క్వాలిటీ గల టిఫిన్లు, శాఖాహార భోజనాలు కాకినాడ జిల్లా ప్రజలకు అందుబాటులో తేవడం దేవ్ మధు వీరేష్ గొప్ప విషయం అన్నారు. నూతన రెస్టారెంట్ మరింత ప్రజల ఆదరణ పొందాలని కోరారు.

ఈ సందర్భంగా మధుస్ కేఫ్ వ్యవస్థాపకులు దేవ్ మధు వీరేష్ మాట్లాడుతూ దేశంలో ఉన్న వంటకాలను కాకినాడలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, రాష్ట్రంలో మధు స్కేప్ 8బ్రాంచ్‌లనుత్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. రకరకాల వంటకాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగిందని దేవ్ మధు వీరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# అనంతబాబు అవినీతిపై విచారణ జరిపించాలి

**- అర్హత లేనివారికి అధ్యక్ష స్థానం కట్టబెట్టారు**

**- దొంతు మంగేశ్వరరావు**




**ఎటపాక, మేజర్ న్యూస్ :** 2019 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీ పార్టీ అంత ఉదయ భాస్కర్‌కి డిసిసిబి చైర్మన్‌గా ఎటువంటి ఎన్నిక లేకుండా నామినేట్ చేయడం జరిగిందని, ఆ పదవిని దొడ్డిదారిన, నిబంధనలకు విరుద్ధంగా అనంత ఉదయ భాస్కర్ చేపట్టారని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆరోపి ంచారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంగౌరీదేవిపేటగ్రామంలో శనివారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడంజరిగింది. ఈ సమావేశంలో దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ అనంత బాబు డిసిసిబి చైర్మన్‌గా నియమించబడ్డ తర్వాత అర్హత లేనివారిని, కనీసం సెంటు భూమిలేని వారిని, సహకార చట్టానికి విరుద్ధంగాసొసైటీ సహకార సంఘానికి మండల అధ్యక్షులుగా నామినేట్ చేశారని ఆయన విమర్శించారు. ఆ సమయంలో మండల సొసైటీ అధ్యక్షులు, చైర్మన్ అయిన అనంత ఉదయ భాస్కర్ కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేయడం జరిగిందని ఆయన ఆరోపించారు.

ఎరువులు, విత్తనాలతోపాటు దాన్యం కొనుగోలు విషయంలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, రుణాలు పొందని రైతులు వాస్తవంగా భూమిలేని నిరుపేదలని, అనంతబాబు బినామీ పేర్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని తీసుకోని, దోచుకున్నారని ఆయన విమర్శించారు. ధాన్యం నిల్వలు చేసేందుకు ప్రభుత్వం గోడౌన్లు నిర్మించమని చెప్తే అవి కూడా నాసిరకంగా నిర్మించారని, కొన్ని నిర్మాణాలు చేపట్టకుండానే బిల్లులు కాజేశారని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ నుండి కానీ, ప్రైవేటు వ్యక్తుల స్థలాల్లో గాని చేపట్టిన గొడన్‌ల నిర్మాణాలకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకోలే దంటే అనంతబాబు ఏవిధంగా నిబంధనలు అతిక్రమిం చారో అర్థంచేసుకోవచ్చుఅనిఆయన అన్నారు. నూతనం గా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగతవైసిపి హయాంలో అనంతబాబు డిసిసిబి చైర్మన్‌గా చేసిన అవినీతిపై విచారణ చేసి తగుచర్యలుతీసుకోవాలని,అలాగే నాడు నియమించిన మండల సహకార సంఘం కమిటీలపై కూడా విచారణ చేసి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేసి చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే ప్రసుత్తం వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం నామినేట్ చేసిన జిల్లా, మండల కమిటీలే కొనసాగుతున్నాయని, అట్టి కమిటీలను రద్దు చేసి ఆయా స్థానాల్లో పర్సనల్ ఇంచార్జిలను నియమించాలని ఆయన కోరారు. త్వరలో రంపచోవడరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆధ్వర్యంలో సహకారశాఖ మంత్రి ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి అనంతబాబు అవినీతిపై ఫిర్యాదు చేయనున్నట్లు దొంతు మంగేశ్వరరావు స్పష్టం స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే నానాజికి అభినందనల వెల్లువ

**- శుభాకాంక్షలు తెలిపిన సూర్యారావుపేట జనసైనికులు**



**కాకినాడరూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ గ్రామీణ శాసనసభ్యులుగా జిల్లాలోనే అఖండ మెజారిటీతో గెలుపొందిన పంతం నానాజీ రాజధాని అమరావతి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా కాకినాడ రూరల్ సూర్యారావుపేట గ్రామానికి చెందిన జనసేన బీసీ నాయకులు శెట్టి బాబురావు ఆధ్వర్యంలో నానాజీని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసైనికుడు శెట్టి బాబురావు మాట్లాడుతూ జనసేన పార్టీకి మా సూర్యారావుపేట సాగర తీర గ్రామంలో అధిక మొత్తంలో బీసీలు, మత్స్యకారులు 1750 మెజారిటీ ఇచ్చి నానాజీకి అఖండ మెజారిటీ ఇవ్వడం జరిగిందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నానాజీ అభివృద్ధి చేస్తారని మిఠాయిలు తినిపించారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు అన్యం విశ్వేశ్వరరావు, శెట్టి రాము, కోమలి గణేష్, యల్లబోయిన సూరిబాబు, దూడ సురేష్, గంటా రాజేష్, బొమ్మిడి శ్రీను, కోనాడ లాజరు, గుర్రాల రాము, చింతకా యల వంశీ, కోనాడ ఎలేష్, యల్లబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి సందర్భంగా

## జెడి ఫౌండేషన్ వారిచే రైతులకు సన్మానం



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఆహారం పండించే రైతుని గౌరవించే ఉద్దేశంతో జేడీ లక్ష్మీనారాయణ తలపెట్టిన రైతు పూజోత్సవం కార్యక్రమం రాష్ట్రంలో ఆయా గ్రామాలలో జూన్ 22వ తేదీన నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా జెడి ఫౌండేషన్ టీమ్ తూర్పు గోదావరి జిల్లాఅన్నవరప్పాడుశాఖ వారు జూన్ 22వ తేదీ శనివారం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గత ఆరు సంవత్సరాలగా జెడి ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ వస్తున్నామని దానిలో భాగంగా ఈరోజు పెనుగొండ మండలం వడలి గ్రామంలో జై మిత్ర ఆగ్రో సీడ్స్ అధినేత కూన సూర్యప్రకాష్ మరియు వడలి గ్రామ ఎంపీటీసీ చిటికిన నాగేంద్ర ప్రసాద్ ల ఆధ్వర్యంలో గ్రామంలో పది మంది రైతులకు పూలదండలు, స్వీట్స్, నూతన వస్త్రాలతో సన్మానించామని జెడి ఫౌండేషన్ సభ్యులు పొప్పుప్పు నాగేశ్వరరావు మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ అన్నవరప్పాడు శాఖ సభ్యులు పొప్పొప్పు కృష్ణమూర్తి , బొలిశెట్టి ప్రకాష్ ,పొప్పొప్పు శివ పాల్గొని వడలిగ్రామ రైతులు కునా గోపతిరావు,తోట రాంబాబు, చిటికెన రామారావు, పసుపులేటి ఏడుకొండలు, గుమ్మడి పెద్దిరాజు, సూరిశెట్టి శ్రీను,, పాలూరి సుబ్బయ్య, ఎర్రంశెట్టి సతీష్, నామాల జానకిరామయ్య,పాలూరి ఏడుకొండలు అనే రైతులను సన్మానించడం జరిగింది.

# త్రాగునీటి నాణ్యతలో రాజీ వద్దు - ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం త్రాగునీటి నాణ్యత, వర్షా కాల వ్యాధుల నివారణ పై పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో కూడా వాటర్ స్కీమ్స్ ద్వారా సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతలో రాజీ పడకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ప్రజలకు త్రాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ట్యాంక్ లు వద్ద , పైప్ లైన్లు, కుళాయిలు వద్ద పరిశుభ్రత ఉండాలని, క్లోరినేషన్, ఫిల్టర్ బెడ్స్ నిర్వహణ పై శ్రద్ధ వహించాలని గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ స్వామికు సూచించారు. ఏఎన్ఎం లు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ప్రజల్లో వ్యక్తి గత పరిశుభ్రత, ఆహారపు అలవాట్లు వంటి వాటి పై అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ లకు సూచించారు. స్కూల్స్ లో పిల్లలకు సరఫరా అయ్యే త్రాగునీరు నాణ్యత కిట్స్ ద్వారా పరీక్ష చేయించాలని మండల విద్యా శాఖాధికారి కిరణ్ బాబుకు సూచించారు. పంచాయతీలలో తరచూ త్రాగునీటి పరీక్షలు చేయాలని ఈఓ ఆర్డీ కి సూచించారు.అనంతరం ఎంపిడిఓ ఈఓఆర్డి, గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ ఒక బృందంగా కొమరగిరిపట్నం, ఎస్ పల్లిపాలెం, సామంతకు, బోడసకుర్రు గ్రామాల్లో పర్యటించి త్రాగునీరు సరఫరా చేసే స్కీమ్స్ వద్ద వాస్తవ పరిస్థితులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, గ్రామీణ నీటి సరఫరా సహాయ ఇంజనీర్ స్వామి, డా. స్పందన, డా. బాలసుబ్రహ్మణ్యం, ఈఓ ఆర్డీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలి





**కాకినాడ, మేజర్ న్యూస్ :** డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు.శనివారం కాకినాడ పట్టణం బాలాజీ చెరువు సెంటర్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ జె.నివాస్..సాంఘిక సంక్షేమం, ఏపీఈడబ్ల్యూఐడీసీ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, సంక్షేమ, మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ) ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, అధికారులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ కాలేజీ బాయ్స్ హాస్టల్ అభివృద్ధి, నిర్మాణ పనులు నిమిత్తం ఎంపీ, రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదనంగా నిర్మిస్తున్న గదులు ప్రస్తుతం అవసరం ఉన్న నేపథ్యంలో బిల్లులు వెంటనే సమర్పించి పనులు వేగవంతం చేయాలన్నారు. తొలుత విద్యార్థులు భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్, మరుగుదొడ్లు ఇతర సదుపాయాలతో ఒక బ్లాక్ ను సిద్ధం చేసి, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు శుభ్రం చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు వసతి కల్పించేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ పరిశిలనలో జిల్లా కలెక్టర్ వెంట సాంఘిక సంక్షేమశాఖ జేడీ డి.వి.రామణమూర్తి, ఏపీఈడబ్లుఐడీసీ డీఈ వెంకటరాజు, ఏఈ రామారావు ఇతర ఇంజనీరింగ్ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య పేరుతో ప్రైవేటు స్కూళ్లలో దోపిడి..

**- పాఠ్య పుస్తకాల ధరలతో బెంబేలు..**

**- అన్ని మాము(ళ్లే)లే అన్నట్లుగా అధికారుల శైలి..**




**కొత్తపేట, మేజర్ న్యూస్ :** వేగంగా మారుతున్న సమాజంలో విద్య ప్రధాన భూమికయింది.దాంతో చదువుపై దృష్టి పెడుతున్నారు.ప్రతి ఒక్కరూ తమ పిల్లలను గొప్పగా చదివించుకోవాలని ఆశపడుతున్నారు.తల్లిదండ్రుల ఆసక్తిని ఆసరాగా చేసుకుని ప్రైవేటు స్కూల్ యజమాన్యం విద్యను వ్యాపారంగా చేసుకుని దోపిడీ మొదలుపెట్టారు.మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠ్య పుస్తకాల పేరట విద్యార్థుల తల్లిదండ్రులకు చుక్కలు చూపిస్తున్నాయి.ప్రైవేటు విద్యా సంస్థల ధన దాహానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నలిగిపోతున్నారు.స్కూల్ డ్రెస్సులు,పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,ఇతర విద్యాసామాగ్రిల పేరుతో కొన్ని ప్రైవేట్ పాఠశాలాల్లో యాజమాన్యాలు వ్యాపారంగా మార్చి నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లోనే ప్రత్యేకంగా దుకాణాలను ఏర్పాటు చేస్తే...కొన్ని పాఠశాలల యాజమాన్యాలు మాత్రం తాము నిర్ణయించిన బయట దుకాణాల్లోనే కనుగోలు చేయాలి అని హుకుం జారిచేస్తున్నారు.ఈ విద్యా వ్యాపార సంస్థలు నిర్ణయించిన ధరకే విద్యార్థుల తల్లి దండ్రులచే కొనుగోలు చేయిస్తున్నారు.సొంత సిలబస్ పేరుతో నిర్వాహకులు పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు విక్రయాలు చేస్తున్నారు.కొన్ని ప్రైవేటు పాఠశాలలో ఒకటో తరగతికే విద్యార్థుల పాఠ్య పుస్తకాలకు సుమారుగా రూ.3 వేలు నుండి రూ.5 వేలు తీసుకుంటున్నారు. ఈ రకంగా దోపిడీకి పాల్పడుతున్నాయి.ప్రభుత్వ విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో,పుస్తకాల విక్రయాల పేరిట దోపిడీ కొనసాగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక వైపు పుస్తకాల పేరుతో మరో వైపు అధిక ఫీజులు వసూళ్లతో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నా అన్ని మాము(ళ్లే)లే అన్నట్లుగా అధికారులు కనీసం కన్నెత్తి చూడడం లేదు.నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి ఉందని ఫీజులు,పాఠ్య పుస్తకాల పేరట దొచేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి మొక్కుబడి తనిఖీలతో సరిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు పాఠశాలలో జరగకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## చందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు

**- భక్త జనంతో పులకించిన క్షేత్రం**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** శ్రీదేవి భూదేవి సమేత చందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి క్షేత్రం భక్తజనంతో పులకించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్య ఫలం అనే నానుడితో వేలాది మంది భక్తులు ఏడు ప్రదక్షణలు చేసి స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకు ంటు న్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శనివారం స్వామివారి ఆదాయం 37 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాసు, సిబ్బంది పర్యవేక్షించారు.

## యూనీఫాం, పాఠ్య పుస్తకాలు పంపిణీ



**కూనవరం, మేజర్ న్యూస్ :** వెంకన్నగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శ్రీరాంపురం లో ప్రధానోపాధ్యాయులు పి.కన్నారావు ఈ విద్యా సంవత్సరంలో తల్లిదండ్రుల తొలి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం పంపిణీ కార్యక్రమం తల్లిదండ్రులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ 6 సంవత్సరాలు నుండి 14 సంవత్సరాలు వయస్సు కలిగిన పిల్లలు ఉండవలసిన చోట పనిలో కాదు బడిలోనే ఉండాలని, పిల్లలందరినీ ప్రతి రోజూ బడికి హాజరు అయ్యేవిధంగా చర్యలు తల్లిదండ్రులు తీసుకోవాలని,బడి ఈడు పిల్లలందరూ తప్పని సరిగా బడిలోనే ఉండాలని,బడి బయట పిల్లలు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా పాఠశాలలో నమోదు అయ్యేందుకు మీవంతు సహాకారం అందించాలని తల్లిదండ్రులను కోరారు.చదువు ఒక ఆయుధం లాంటిది.మీ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ బడికి విద్యార్థులను పంపించాలని కోరారు.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు అరుణ కుమారి, మహాలక్ష్మి, సరస్వతి,సీత, రాజారావు,అర్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
23 జూన్ 2024



### ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు -భక్తులకు అన్నసమారాధన



అనపర్తి, మేజర్ న్యూస్ : మండలంలోని, పొలమూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ దత్త నాగసాయి ఆలయంలో సత్తి దేవదానరెడ్డి (బాబా) ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి సకుటుంబంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి బాబా వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొలమూరు పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి వద్ద ప్రసాదం స్వీకరించారు.



# ముగ్గురు రెవెన్యూ అధికారులకు అవార్డులు

అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సందర్భంగా తమ విధుల నిర్వహణను అంకితభావంతో నిర్వర్తించి ఉత్తమ ప్రతిభ చూపిన మండలంలోని ముగ్గురు రెవెన్యూ అధికారులకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదగా అవార్డులు అందుకున్నట్లు తహసీల్దార్ జె.విమలకుమారి శనివారం తెలిపారు. తహసీల్దార్ విమలకుమారితో పాటు డిప్యూటీ తహసీల్దార్ పి.నాగపద్మలక్ష్మి, ఆర్ఎ ఎం.డీ.ఇబ్రహీంలకు ఉత్తమ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఎలు, సర్వేయర్లు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# ధరల నియంత్రణకు అధికారుల చర్యలు చేపట్టాలి

## – జేసీ ఎస్ రామ్ సుందర్ రెడ్డి

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లాలో కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు ధరల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినియోగదారుల ప్రయోజనం నిమిత్తం జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో ధరల పర్యవేక్షణ కమిటితో సమావేశము నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు, నిత్యావసర వస్తువులు ధరలు పెరగుతూ ఉండడంతో వెంటనే ధరలు తగ్గుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కృత్రిమ నిల్వలు చేపట్టి ధరల పెరుగుదలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కూరగాయలు, నిత్యావసర వస్తువుల వర్తక సంఘాలకు తెలియజేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజూ ధరలు సమీక్ష చేసి ఎవైనా ధరలు అధికంగా పెరగితే తక్షణమే వాటిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసి, రైతు బజారులు ద్వారా అమ్మకాలు చేపట్టాలన్నారు. రైతు బజారులో నిర్దేశించిన ధరలు కంటే అధికంగా





ఎవరైనా అమ్మకాలు జరిపితే తక్షణమే వారి అనుమతులు రద్దు చేసి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జేసీ రామ్ సుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి కె.ఆర్.ఆర్. నాగేశ్వరరావు,పౌర సరఫరాల మేనేజర్ ఎం.బాలసరస్వతి, జిల్లాపౌరసరఫరాలఅధికారి ఎం.వి.ప్రసాద్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎన్. మల్లికార్జునరావు, కాకినాడ నగరంలోని రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్, కాకినాడ వ్యాపారులప్రతినిధులు,ఎడిబుల్ ఆయిల్స్ మర్చంట్స్ అసోసియేషన్, రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కిట్స్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం కిట్స్ మహిళా ఫార్మసి కళాశాలలో కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఆదేశాల మేరకు పెద్దాపురం సెబ్ సిఐ, ఎస్సైల ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థినీలకు, ప్రజలకు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని పులిమేరు, తిరుపతి గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పెద్దాపురం సెబ్ స్టేషన్ సిఐ, ఎస్సై, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### శనీశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు..



కొత్తపేట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు,సర్వ దర్శనములు జరిపించారు. తైలాభిషేకముల ద్వారా రూ.1,66,000,అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.45,210 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధి కారిణి కె.విజయలక్ష్మి తెలియజేశారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించడమే టీడీపీ లక్ష్యం - కారం వెంకటేశ్వర్లు



ఎటపాక, మేజర్ న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించడమే టీడీపీ పార్టీ లక్ష్యమని ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో గల సిఎస్ఐ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను, బట్టలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పా శ్రీనివాస్ నేతృతంలో శనివారం పేద విద్యార్థులకు ఎటపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అందించారు. ఈ సందర్భంగా కారం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేయడం జరిగిందని, దాని కోసమని చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15,000 చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్రని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దేనేని వెంకటేశ్వర్లు, పసుపులేటి రాంబాబు, అనుగోజ్ మురళి, రామకృష్ణ, సిసం వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

### గృహ ఆధారిత విద్యను పరిశీలించిన జిల్లా సహిత విద్యా సమన్వయకర్త 'చామంతి'



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో శనివారం 2024-25 అకాడమిక్ సంవత్సరానికి సంబంధించి గృహ ఆధారిత విద్యలో భాగంగా సంబంధిత పిల్లలను జిల్లా సహిత విద్య సమన్వయకర్త మరియు కమ్యూనిటి మొబిలైజేషన్ అధికారి చామంతి నాగేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి వి.ఆర్.కె.చౌదరితో కలసి పరిశీలించడం జరిగింది. గృహ ఆధారిత విద్యకు సంబంధించిన నాగ దుర్గ అంజి అనే సిరబ్రల్ పాలసి మరియు మానసిక వైకల్యం గల చైల్డ్ ఇంటికి వెళ్ళి సందర్శించి చైల్డ్ యొక్క ఆర్థిక స్థితి, విద్య స్థితి అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే బండారు ఆనంద్ సిరబ్రల్ పాలసి మరియు మానసిక వైకల్యం గల చైల్డ్ ఇంటికి కూడా వెళ్ళి ఫిజియోథెరపి, అలవెన్స్‌లు అందే విషయంపై వివరంగా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట భవిత సహిత ఉపాధ్యాయులు బి.దుర్గాప్రసాద్ రెడ్డి, బి.ఆనందరావు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు ఉన్నారు.

## సిఎంవో ఆకస్మిక తనిఖీలు



సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో, ఐఆర్పి కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు సామర్లకోట ఎంఈఓ కార్యాలయంను శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. సామర్లకోట మండలానికి వచ్చిన "స్టూడెంట్ కిట్స్" స్టాక్ పాయింట్ కు వచ్చిన కిట్టులు పాఠశాలకు పంపిణీ జరిగిందా లేదా అనే విషయాలను ఎంఈఓ-2 పి పుల్లయ్యను అడిగి తెలుసుకున్నారు. స్టూడెంట్ కిట్స్ లో ఇప్పటివరకు 1వ తరగతి విద్యార్థులకు డిక్షనరీలు 469, ఒకటి నుండి పది తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకములు 60,431, 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు 56,052, బూట్లు బాలురకు 3,956, బాలికలకు 4,134 వచ్చినట్టుసి ఎం వోకు వివరించారు.

ఇంకా యూనిఫారమ్స్, బాగ్‌లు రావలసి ఉన్నట్టు చెప్పారు. అనంతరం ఆయన ప్రతి శని వారము దివ్యాంగ విద్యార్థులకు నిర్వహించే ఇంటివద్దనే విద్య కార్యక్రమములో భాగముగా స్థానిక వీర్రాఘవపురములో విద్యార్థి యాళ్ళ ప్రజ్ఞ సాయి శ్రీ ఇంటిని సందర్శించి అక్కడ జరిగిన ప్రత్యేక బోధనా పరికరములను ఉపయోగించి జరుపుతున్న విద్యపై విద్యార్థి తల్లి దండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఎన్ సి ఆర్ టీ లు పాల్గొన్నారు.

## గ్రామాలలో త్రాగునీరు నాణ్యత పరీక్షలు తరచూ చెయ్యాలి

### – ఎంపీడీవో హిమ మహేశ్వరి





పెరవలి, మేజర్ న్యూస్ : రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాలలో తరచూ త్రాగునీటి నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని పెరవలి ఎంపీడీవో హిమమహేశ్వరి అన్నారు. జూన్ 22వ తేదీ శనివారం పెరవలి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి గ్రామంలో సక్రమంగా మంచినీటి నిర్వహణ చేయవలెనని, ఓహెచ్ఎస్ఆర్ ( ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్) తరచూ శుభ్రం చెయ్యాలి అని ఆమె ఆదేశించారు. రిజిస్టర్లన్నీ విధిగా మెయింటైన్ చేయవలెనని , ఇంజనీరింగ్ అసిస్టెంట్ లందరూ మీ మీ గ్రామాల్లో ప్రతి స్కూలు ప్రతి అంగన్వాడి సెంటర్ లో వాటర్ టెస్ట్ లు తరచూ చేయాలని అన్నారు. ఏఎన్ఎం లందరూ ఇంటింటికి తిరిగి ప్రజలలో డయేరియా పై అవగాహన కల్పించాలి అన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ సాయి, ఈవోపిఆర్డి సిహెచ్ వి రమణ పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులుపాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కే హిమ మహేశ్వరి ఇచ్చిన ఆదేశాల మేరకు అన్నవరప్పాడు గ్రామంలో అంగన్వాడి సెంటర్ 33 లో అన్నవరప్పాడు ఇంజనీరింగ్ అసిస్టెంట్ జరేష్ అంగన్వాడీ టీచర్ రామలక్ష్మిల ఆధ్వర్యంలో మంచినీటి నాణ్యత పరీక్షలు నిర్వహించారు. నడిపల్లి గ్రామపంచాయతీలో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ను క్లోరినైజేషన్తో సుభ్రపరచడం జరిగింది.

### శృంగార వల్లభ స్వామి దర్శనానికి పొటెత్తిన భక్తులు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,14,700/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.65,742/-లు, కేశఖండన ద్వారా రూ.7,560/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.26,835/- మొత్తం రూ.3,15,137/-లు స్వామి వారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేట్లపాలెంలో ప్రబలిన డయేరియా



సామర్లకోట, మేజర్ న్యూస్ : వేట్లపాలెం గ్రామంలో డయో రే వ్యాపించి ఒక మహిళ మృతి చెందిన వై 8 స్థానికులు కథనం ప్రకారం 13 రోజులుగా వేట్లపాలెం గ్రామంలోని జనుల తోటి ప్రాంతంలో త్రాయనీటికి త్రాగునీటికి సంబంధించిన పైపులైను డ్రైనేజీ లోంచి రావడంతో అక్కడ మురుగునీరు వ్యాపించి డయేరియా ప్రబలినట్లుగా గుర్తించారు. 3 రోజుల క్రితం జొన్నల దొడ్డి ప్రాంతానికి చెందిన సత్యవతి అనే మహిళను ఆసుపత్రిలో చేర్పించిన శనివారం ఆస్పత్రిలో మృతి చెందినట్లు తెలిపారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురు తరలింపు మరికొంత మంది పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స మొత్తం వేట్లపాలెం జొన్న తోటి ప్రాంతంలో 30 మంది వరకు డయేరియా బారిన పడినట్లు అధికారులు గుర్తించారు దాంతో వైద్య సేవలు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

-డయేరియా ప్రబలిన ప్రాంతాన్ని పరిశీలించిన జనసేన జిల్లా అధ్యక్షులు

వేట్లపాలెం గ్రామంలో డయేరియా బాధపడుతున్న రోగులను అలాగే డయేరియ ప్రభాలిత ప్రాంతాన్ని జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి (బాబు) శనివారం పరిశీలించి జిల్లా వైద్యాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాబు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్య ధోరణికి పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాల్లో చూసిన ఏ పట్టణంలో చూసిన అభివృద్ధి నోచుకుని పరిస్థితి ఏర్పడిందన్నారు. త్రాగునీరు సరిగ్గా రాకపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో డయేరియా ప్రభావం చూపించిందని తెలిపారు. సుమారు 30 మందిని వ్యాధి బారిన పడడం చాలా బాధాకరమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో మాట్లాడి 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యం అందించేలా ఉండాలని అలాగే ఎప్పటికప్పుడు శానిటేషన్ కార్యక్రమంలో పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం గౌరవ అధ్యక్షులు కఠరి శ్రీను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పిట్టాజానకి రామారావు , శ్రీనివాస్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్‌ను ఘనంగా సత్కరించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



కాకినాడ, మేజర్ న్యూస్ : అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ నా అభిమాన హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మా కాకినాడ జిల్లాలోని పిఠాపురం నియోజకవర్గం నుండి 72,000 మెజార్టీతో గెలిచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నియమితులైన శుభ సందర్భంగా వారికి తెలియజేయడానికి విచ్చేశానని, ఆయన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఈ రాష్ట్రం, మా జిల్లా మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

ఆయన వెంట కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు, తామరాడ మాజీ సర్పంచ్ అనుకూల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# వేట్లపాలెంలో డయేరియా పరిస్థితి కంట్రోల్‌లోనే ఉన్నది

### – డిఎంహెచ్వో



సామర్లకోట, మేజర్ న్యూస్ : వేట్లపాలెం గ్రామంలో డయేరియా పరిస్థితి కంట్రోల్ లోనే ఉన్నదని జిల్లా వైద్య శాఖధికారి డా. నరసింహ నాయక్ చెప్పారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సాధారణంగా వర్షాకాలంలో నీటి కాలుష్యం కారణంగా ప్రజలు వాంతులు, విరోచనాలు వంటి బలహీనతలకు లోనయ్యే అవకాశలు న్నాయాన్నారు. ప్రస్తుత పరిస్థితికి కారణాలు తెలుసు కునేందుకు గ్రామంలో త్రాగునీటి సాంపిళ్ళు తీసుకున్నామన్నారు. అవి పరీక్షల నిమిత్తం పంపినందున రిపోర్టులు వస్తే కారణాలు తెలుస్తాయన్నారు. ఇంకా గ్రామంలో ప్రత్యేక బృందలతో ఇంటింటా సర్వే జరుపుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకుంటున్నట్టు చెప్పారు. 24 గంటలపాటు ప్రత్యేక వైద్య బృందలను అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందిస్తున్నట్టు చెప్పారు.

ఎవరికైనా వాంతులు, విరోచనాలు అవుతున్నా, కడుపునొప్పిగా ఉన్నా వెంటనే పిహెచ్సీ కి రావాలన్నారు. అలాగే ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉండగా భూజించాలని, నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని, నిల్వ పదార్థాలు భిజించరాదనీ డిఎంహెచ్వో సూచించారు. డయేరియాతో మృతిచెందిన మహిళ షుగర్ వ్యాడితో ఉన్నందున బలహీనతకు లోనై మృతిచెందినట్టు చెప్పారు. ప్రస్తుతం చికిత్స పందుతున్న వారి ఆరోగ్యం బాగానే ఉందని ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డయేరియా ప్రభలడం పై ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఉప సర్పంచి గోలి శ్రీరామ్, తెదేపా నాయకులు గుమ్మళ్ళ రామకృష్ణ తదితరులు గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి దైర్యం చెప్పారు.

## మహోన్నత వ్యక్తి సూర్యారావు

### – రక్తదాన శిబిరంలో వక్తలు




పెద్దాపురం, మేజర్ న్యూస్ : అభ్యుదయ కవి, సిపిఎం నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యాసలపు సూర్యారావు మహోన్నత వ్యక్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం సూర్యారావు 12వ వర్ధంతి సందర్భంగా యాసలపు సూర్యారావు భవనంలో కమిటి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొన్నారు. సిరపురపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో పలువురు వక్తలు సూర్యారావు చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు, ప్రజానాట్యమండలి కళాకారులు, రోటరీ బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ప్రతీ రోజు ప్రజలందరికీ పట్టెడు అన్నం పెట్టే రైతు అందరికీ పూజ్యనీయుడని కోనసీమ ఆహార నిధి అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ అన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఇరుసుమండలో ఆహార నిధి, జేడీ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో రైతు పూజోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఏరువాకకు పూజలు నిర్వహించి దుక్కు దున్నారు.

అనంతరం రైతులకు నూతన వస్త్రాలు ఇచ్చి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంకిరెడ్డి కాశీ, విజయరావు, ఏడుకొండలు, మహేష్, వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 24న 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ



**- ఆర్డీఓ సీతారామారావు**

**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేది సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ జె.సీతారామారావు తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది అప్రమత్తగా ఉండాలి

**- ప్రజలు పరిశుభ్రమైన త్రాగునీటిని సేవించాలి**
**- అత్యవసర పరిస్థితులలో రవాణా కొరకు 108, 104 వాహనాలను సిద్ధంగా ఉంచాం**
**- డీఎంహెచ్వో డా.కె.వెంకటేశ్వరరావు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, వారి పరిధిలోని క్షేత్ర స్థాయి సిబ్బంది కార్యాచరణతో అంటు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మందులు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె.వెంకటేశ్వరరావు ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సిజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు నియంత్రణపై పిహెచ్సి వైద్యాధికారులు, వారి సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. కే. వెంకటేశ్వరరావు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పిహెచ్సి వైద్యాధికారులు వారి సిబ్బంది మండలస్థాయిలోని అన్ని శాఖలఅధికారుల సమయవ్యయంతో సోమవారం సీజనల్ మరియు అంటూ వ్యాధులు నియంత్రపై తీసుకోవలసిన జాగ్రత్తలు కొరకు సమావేశాన్ని నిర్వహించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో



ఎపిడమిక్ కొరకు అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య పరంగా ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన ఎదుర్కనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అన్నీ పంచాయతీలకు ముందుస్తూ సమాచారం అందించి సిద్ధంగా ఉండాలని తెలియచేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితులలో రవాణా కొరకు 108, 104 వాహనాలను సిద్ధపరచుకోవాలని, రెఫరెల్ సెంటర్ నందు వార్డుల సమాచారం దగ్గర ఉంచుకోవాలని తెలియ చేశారు. కాచి చల్లార్చిన పరిశుభ్రమైన త్రాగు నీటిని ప్రజలకు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్లు,మంచి నీటి బావులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ జరిగేటట్లు చర్యలు తీసుకోవాల్లన్నారు. ఎక్కడైనా మంచినీటి పైప్ లీకేజ్ లు వుంటే అటువంటి పబ్లిక్/ ప్రైవేటు నీటి కుళాయిలను మరమత్తులు చేయించి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని, గుంటల్లో నిల్వవున్న నీటిలో దోమపిల్లలు పెరగకుండా పంచాయతీవారి సహకారముతో సక్రమమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలములో వచ్చు నీటి జనిత నీళ్ళవిరేచనములు, వాంతులు, పచ్చ కామెర్లు, టైఫాయిడ్, దోమలు వలన మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు.

కరోన వైరస్ నియంత్రానే లక్ష్యంగా గ్రామాల్లో, పట్టణములలో నగర పంచాయతీ కమీషనర్లు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్స్, పంచాయతీ శాఖ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు వారి పరిధిలోని క్షేత్ర స్థాయి సిబ్బంది ఆరోగ్య సంబంధిత అంశాలపై ప్రజలకి అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచనలు అందించామన్నారు. ఈ కార్యక్రమములో ఎపిడమిక్ సూపర్వైసర్ ఎం పి హెచ్ ఈ ఓ జాన్ సన్ , ఏపీడమాలజిస్ట్ సుధీర్ ఇతర వైద్య వైద్య సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామ మందిరం నిర్మాణంలో పాల్గొనడం అదృష్టం





**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** తాను ఎంపీగా పనిచేసినా, రాజకీయాలలో చురుగ్గా పాల్గొన్నా అయోధ్య రామ మందిరం నిర్మాణంలో స్వయంగా పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతం అని మాజీ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గోకరాజు గంగరాజు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విశ్వహిందూ పరిషత్ తరపున దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రముఖ క్రికెటర్, రంజీ ప్లేయర్, జనసేన నాయకుడు దేవు మధు వీరేష్ కాకినాడలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన గోకరాజు మీడియాతో మాట్లాడారు. తాను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేస్తున్న కాలంలో పూర్తి పారదర్శకంగా ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎమ్మెస్కే ప్రసాద్ వంటి టీంను తాను తయారు చేసానని ఇది గర్వంగా ఉంది అన్నారు. భారత క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాష్ట్రానికి వచ్చిన సమయంలో ఇది ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కాదు, ఆదర్శ క్రికెట్ అసోసియేషన్ అంటూ కితాబు ఇచ్చారని ఇది తన పనితనానికి నిదర్శనం అన్నారు. రంజి ప్లేయర్‌గా, జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ప్రతిని ధిగా, మధు వీరేష్ తనను పలుసార్లు కాకినాడకు పిలువడం జరిగిందన్నారు. వీరేష్ కరపలో లక్షల రూపాయలతో జాతీయస్థాయి క్రికెట్ ఆడే విధంగా పిచ్ తీర్చిదిద్దారని అభినందించారు. మధు వీరేష్ జనసేనలో చురుగ్గా పనిచేస్తూ ఇటీవల పార్లమెంట్ ఎన్నికలలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ఆయన హొటల్ రంగంలో ఉన్నత స్థానంలో ఉన్నారని, మరిన్ని బ్రాంచులు ఏర్పాటు చేయడం ద్వారా రాజకీయాలలోనేగాక వ్యాపార వాణిజ్యరంగంలో కూడా ముందుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గోకరాజు బృందానికి మధు వీరేష్ ఘన స్వాగతం పలికారు. జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది కొమ్మన సతీష్, మరో ప్రముఖ న్యాయవాది, క్రికెట్ ప్లేయర్ మహమ్మద్ రఫీ కిద్వాయి, జనసేన నాయకులు గంటా స్వరూప, బిజెపి నాయకుడు కృష్ణంరాజు వివిధ పార్టీల నాయకులు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం






**కాకినాడ, మేజర్ న్యూస్ :** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని కాకినాడ సౌత్ సెబ్ సిఐ ఆర్.జె.సతీష్ బాబు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, కె. సతీష్ కుమార్ మరియు కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, జిల్లా అధికారి కె.శ్రీలక్ష్మి ఆదేశముల మేరకు శనివారం కాకినాడ సౌత్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ అధ్వర్యంలో కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం ప్రాంతంలో గల శాంతినికేతన్ జూనియర్ కాలేజ్ నందు విద్యార్థి విద్యార్థినులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు గురించి, మాదకద్రవ్యాలతో పెట్టుబడితే చట్టరీత్యా తీసుకొనే కఠిన చర్యలు గురించి విద్యార్థి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన సదరు విషయాన్ని స్థానిక పోలీసులకు గానీ సెబ్ అధికారులకు గానీ తెలియచేయవలసినదిగా వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్ సీతారాం, కాకినాడ సౌత్ సెబ్ సిఐ ఆర్.జె. సతీష్ బాబు, సిబ్ ఎస్సై ఐ.ఎన్.ఎస్. బాలాజీ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## శనీశ్వర స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**కొత్తపేట, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు.శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు,సర్వ దర్శనములు జరిపించారు.తైలాభిషేకముల ద్వారా రూ.1,66,000,అలాగేఅన్న ప్రసాదం విరాళాలుగా రూ.45,210 ఆదాయం వచ్చినట్లుఆలయ కార్య నిర్వహణాధికారిణి కె.విజయలక్ష్మి తెలియజేశారు.

## జడ్పీ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణి




**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం జడ్పీ పాఠశాల నందు సర్పంచ్ హేమంత్, వైస్ ఎంపీపీ బండారు సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అప్పారావు, పాఠశాల చైర్మన్ శ్రీను అధ్యక్షతన నిధులు వృధా అవ్వకుండా మారిన ప్రభుత్వం పాత పాఠ్యపుస్తకాలనే పంపిణీ చేయమని ఆదేశించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను అనుసరించి పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు, గడ్డిపాటి ప్రసాద్, రాము, శివ, ఉమా జనసేన నుండి మండల అధ్యక్షులు, దాసరి నరేంద్ర కుమార్, ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, టౌన్ ప్రెసిడెంట్ యాలం శ్రీకాంత్, పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



సామర్లకోట, మేజర్ న్యూస్ : ఒకే బడిలో ఓనమాలు దిద్దుకొని... లబ్ధప్రతిష్టులైన గురువుల వద్ద అక్షర జ్ఞానాన్ని పొంది జీవన ప్రయాణం సాగించిన స్నేహితులంతా 50 సంవత్సరాల తరువాత ఆత్మీయంగా కలుసుకున్న క్షణాలవి... తమకు విద్యాబుద్దులు నేర్పిన నాటి గురువులను వినమ్ర పూర్వకంగా సత్కరించుకున్న వేళ, సామర్లకోట మునిసిపల్ హైస్కూలు విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు సామర్లకోట ఎస్.ఆర్. గ్రాండ్ పార్క్ లో ఘనంగా జరిగాయి. సామర్లకోట అయోధ్యరామ పురం మునిసిపల్ హైస్కూల్లో 1972-73 లో పదవతరగతి చదువుకుని ఎక్కడెక్కడో స్థిరపడిన నాటి విద్యార్థులు సుమారు 50 మంది ఈ స్వర్ణోత్సవ వేడుకలకు సామర్లకోట తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 50 సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు మునిసిపల్ హైస్కూలు చదివుకున్నామని అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, ఈ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి ఈ కలయిక మరపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఎంతో కృషి చేసిన తమ తోటి మిత్రులు డా. వేల్పుల సత్యనారాయణ, వేల్పుల అప్పారావు, ఎస్.వి. రమేష్ బాబు, గాలి కేశవరావు, నేతి చక్రధరరావు, పేరి బాలకృష్ణ, కట్టా బాబూరావు, బి.వి. రాఘవలు, బి.వి. సుబ్బారావు, ఎన్. మనవాళ్ళు, పుట్ట వేంకట రమణ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## మెగా డీఎస్‌ఈ - 2024కి పోటీ పరీక్షలకు హాజరుకు ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనార్టీకి అభ్యర్థులకు..




**- రాజమండ్రి బి.సి స్టడీ సర్కిల్ నందు జూలై 1వ తేదీ నుండి ఉచిత శిక్షణ తరగతులుప్రారంభం**
**- దరఖాస్తుకు చివరి తేదీ జూన్ 30**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు వారి ఆదేశాల మేరకు, వెనుకబడిన తరగతుల అధ్యయనకేంద్రం రాజమహేంద్రవరం నందు మెగా డీఎస్‌ఈ పరీక్షకు హాజరగు అభ్యర్థులకు తూర్పు గోదావరి జిల్లాలోని బి.సి స్టడీ సర్కిల్ నందు జూలై 1వ తేదీ నుండి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించబడునని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పిల్లి సత్య రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శిక్షణ తరగతుల తో పాటు ప్రతి సబ్జెక్టుకి సంబంధించిన ప్రాక్టీసు టెస్టు మరియు గ్రాండ్ టెస్టు కూడా నిర్వహించబడునని, లైబ్రరీ సౌకర్యం కూడా ఉందని తెలియజేశారు. రెండు నెలల శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ 1,000/-, నెలకు స్టయిఫండ్ 1,500/- మరియు బుక్స్ వెలవెన్సెస్ లాంటి సౌకర్యములు కలవని పేర్కొన్నారు. కావున ఆసక్తి మరియు అర్హత గల ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీకి సంబంధించిన అభ్యర్థులు డీఎస్‌ఈ - 2024 పోటీ పరీక్షకు సిద్ధపడుతున్న అభ్యర్థులు పదవ తరగతి, ఇంటర్, ఎస్ జి టి టెట్ క్వాలిఫైడ్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సెల్ఫ్ అడ్రస్ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేసి జూన్ 30వ తేదీ లోగా ఈ దిగువ తెలిపిన చిరునామాకు పంపాలన్నారు. డైరెక్టర్, ఏపీ బీసీ స్టడీ సర్కిల్, నియర్ ఆర్ట్స్ కాలేజ్, రాజమహేంద్రవరం-533133 తూర్పుగోదావరి జిల్లా.. వారికి దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా బి.సి స్టడీ సర్కిల్ సంచాలకులు పిల్లి సత్య రమేష్ ఆ ప్రకటనలో తెలియజేశారు. బి.సి స్టడీ సర్కిల్ నందు ఉచిత శిక్షణ పొందగోరు అభ్యర్థులు మరిన్ని ఇతర వివరములు కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 0883 2421129, 9393934825, 8639447339 సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

# జూన్ 24 నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- స్పందన స్థానంలో పిజిఆర్ఎస్ ద్వారా అర్జిల స్వీకరణ జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం**
**- జిల్లా, డివిజన్, మండల కేంద్రంలో అధికారులు హాజరు కావాలి**
**- కలెక్టర్ డా కె.మాధవీలత**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జూన్ 24 సోమవారం నుంచి "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో మార్చి నెల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నిలుపుదల చెయ్యడం జరిగిందని తెలిపారు.

రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పి జి ఆర్ ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు నిర్వహిస్తున్న స్పందన స్థానంలో " పి జి అర్ ఎస్ " ద్వారా ప్రజల నుంచి ప్రతి సోమవారం అర్జీలను స్వీకరించనున్నట్లు ఆమె తెలిపారు.

"పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ " అనేది సార్వత్రిక ఫిర్యాదుల పరిష్కార హెల్ప్‌లైన్, ఇది పౌరులు తమ సమస్యను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలియజేయడానికి అనుమతిస్తుందని, పౌరులు 1902 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయవచ్చునని కలెక్టరు తెలియ చేశారు. ఇందులో వ్యక్తిగత లేదా గృహ-స్థాయి ఫిర్యాదులను నమోదు చేయండి, నమోదిత ఫిర్యాదు యొక్క స్థితి గతులు తెలుసుకోవడం, ప్రభుత్వ సేవలు, పథకాల వివరాలు గురించి ఆరా తీయండి వంటి అంశాలను పోర్టల్‌లో అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ నందు, అదేవిధంగా డివిజన్, మునిసిపల్, మండల స్థాయి లో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు ఆమె తెలియ చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ లో కలెక్టరు, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు హాజరు కానున్నట్లు తెలిపారు.అదేవిధంగా డివిజన్ స్థాయి లో ఆర్డీవో, మునిసిపల్ స్థాయి లో కమిషనర్లు, మండల స్థాయి సంబంధిత అధికారులు ఒకే చోట అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరిస్తారని మాధవీలత తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్‌లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా రెవెన్యూ, మునిసిపల్, మండల కేంద్రంలో అర్జీలు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. ఉదయం 10 గంటల నుంచి మ.1.00 గంట వరకు అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, కావున జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే అధికారులకి మీ అర్జీలను అందచేయాలని ఆమె పేర్కొన్నారు.

# ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఎన్నికపై

## పి.ఆర్. కళాశాల పూర్వవిద్యార్థుల సంఘం హర్షం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి స్పీకర్ పి.ఆర్. ప్రభుత్వ కళాశాల పూర్వవిద్యార్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్నికైన సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. అయ్యన్నపాత్రుడు తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం చాలా గర్వంగా ఉందని తెలియజేసారు. కళాశాల అభివృద్ధికి అయ్యన్నపాత్రుడు తమవంతు సహాయ సహకారాలను అందిస్తారని ఆశాభావం వ్యక్తంచేసారు.

కళాశాల ప్రిన్సిపల్ డా॥ బి.వి. తిరుపాణ్యం, ఎస్.వి. గోపాల నర్సరాజా, కె.భామిరెడ్డి,ఎన్.సత్యనారాయణమూర్తి, ఎ.సత్యస్వరూప్, ఎం.శ్రీనివాసరావు, ఇమాం మొహిద్దీన్, సి.హెచ్. ఉషారాణి, టి.హరీష్, వై.ఎస్.ఎన్.మూర్తి,డా॥ జి.వి.సత్యమూర్తి, వి.శారదాదేవి. ఎ.వి.సుబ్రహ్మణ్యం,పి.డి.వి.పి.ఎస్.రాజు,డా॥టి.వి. సత్య నారా యణ, జె.చంద్రరావు, బిహెచ్. శేషగిరిరావు, వి.శ్రీరామ శర్మ, ఎస్.శ్రీరామచంద్రమూర్తి, సుదీన శ్రీనివాస్‌లుహర్షం వ్యక్తం చేసారు.


## జనసేన పార్టీ నాయకులతో నాగబాబు ఆత్మీయ సమావేశం





**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు మండలం చేబ్రోలు పవన్ కళ్యాణ్ నివాసంలో శనివారం పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, పార్టీ అభిమానులతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గొల్లప్రోలు మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు భవిరిశెట్టి రాంబాబు పవన్ కళ్యాణ్ నివాసానికి చేరుకోవడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం పుట్టుకు వచ్చింది. పవన్ కళ్యాణ్ విజయానికి శక్తివంచన లేకుండా పనిచేసిన జనసేన పార్టీ నాయకుడు బవిరిశెట్టి రాంబాబుకు కార్యకర్తలు ఆత్మీయ స్వాగతం పలికారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు కార్యకర్తలతో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశంలో చందుర్తి జనసేన పార్టీ నాయకుడు పినక వెంకట్రావు, తాటిపర్తి మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు కుంపట్ల వీర సత్యనారాయణ, చిన్న జగ్గంపేట జనసేన పార్టీ నాయకుడు సారి పిల్లి నాగేశ్వరరావు, పర్ల రాజా, బస్సా చిట్టిబాబు, బస్సా రాజా, బస్సు దుర్గాప్రసాద్, బసరాజు బాబు, మలిరెడ్డి గంగబాబు, మల్లవరం రామకృష్ణారెడ్డి, కడారి నాయుడు,ఓదురు నాగేశ్వరరావు, బవిరిశెట్టి రాంబాబు మిత్రమండలి సభ్యులు,పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## కార్యాలయాన్ని కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా



**- బొమ్మి ఇజ్రాయిల్**

**అల్లవరం, మేజర్ న్యూస్ :** వైఎస్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిలో ఉన్న కేంద్ర కార్యాలయాన్ని అన్యాయంగా సిఆర్‌డి అధికారులు కూల్చి వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అమలా పురం ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు.

నిర్మాణంలో ఉన్న ఈ భవనాన్ని కూల్చివే యాలన్నా సిఆర్‌డిఏ ప్రిలిమినరీ ప్రొసీడింగ్స్ సవాల్ చేస్తూ వైఎస్ఆర్సిపి హైకోర్టును ఆశ్రయించిన సమయంలో చట్టాన్ని మీరి వ్యవహరించవద్దని కోర్టు సూచించినప్పటికీ మున్సిపల్ అధికారులతో సిఆర్‌డిఏ ఈ కూల్చి వేతను జరుగుతుండటం ఇది కేవలం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా భవనాన్ని కూల్చడం అన్యాయమని బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు.

శాసనసభలో ప్రమాణం చేసి న్యాయబద్ధంగా వ్యవహరి స్తామని 24 గంటలు కాకముందే దౌర్జన్యాలకు చంద్ర బాబు కూట మి ప్రభుత్వం పాల్పడటం ప్రజలందరూ గమని స్తున్నారని, ప్రజలు తిరగబడి బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని తెలియ జేసారు. అదేవిధంగా బాపట్ల జిల్లా చీరాల నియోజవర్గం ఊపిరిపా్లిలో జరిగిన రేప్ అండ్ మర్డర్ విషయంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని,బాధితురాలు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించి నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.